# కర్నూలు | నంద్యాల వార్త

13 ఆగస్టు , 2022 శనివారం పేజీలు 4


## రంగుల వలయంలో నంద్యాల పట్టణం

**- స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా పట్టణాన్ని సుందరంగా అలకరించిన వైనం**



**నంద్యాల విద్య, ఆగష్టు 12, ప్రభాతవార్త:** అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా 75వ స్వాతంత్ర్య వేడుకలు ముగింపు సందర్భంగా 76వ స్వాతత్ర్య వేడుకలకు అహ్వానం పలుకుతూ ఈనెల 15న ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ఇచ్చిన అదేశాల ప్రకారం నంద్యాల పట్టణాన్ని అందంగా ఆనందంగా రంగులవలయంగా తీర్చిదిద్దేదుంకు నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ప్రత్యేక కార్యచనణ సిద్ధం చేశారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాలయాన్ని, పలు భవనాలను, పట్టణంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రాంగణంలో ఉన్న చెట్లకు అందమైన, సుందరమైన బొమ్మలను వేయించి అకట్టుకునే విధంగా చేశారు. పట్టణంలో బారీకేడ్లకు రంగులను ఏర్పాటు చేశారు. పద్మావతీనగర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ఉన్న డబుల్‌రోడ్డు డివైడర్లకు రంగులతో అలంకరించారు. స్వాతంత్ర్య సమరయోధుడైన నంద్యాల గాంధీకి చెందిన ఖాదరబాదర నరసింగరావు చిత్రపటాన్ని కూడ అందంగా తీర్చిదిద్దారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇస్తున్న సహకారంతో నంద్యాల పట్టణాన్ని స్మార్ట్ సిటిగా రూపొందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని పట్టణంలోని సమర్థంగా భూసర్వేకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## కొండ రెడ్డి బురుజుకు.. వెలుగుజిలుగులు

**కర్నూలు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఆజాదీకా అమృతోత్సవ్‌లో భాగంగా కర్నూలు నగరంలోని కొండా రెడ్డి బురుజుకు కొత్త శోభ సంతరించుకుంది. దేశ వ్యాప్తంగా జరుగుతున్న స్వాతంత్ర్య మహోత్సవాలను పురస్కరించుకుని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కొండారెడ్డి బురుజుకు లైటింగ్ డెకరేషన్ చేయించారు. సాదరణ వెలుగులు చిందే లైట్లు కాకుండా జాతీయ జెండా ప్రతిబింబించేలా మువ్వన్నెలు బురుజు గోడలపై ప్రతిఫలించేలాగా ప్రత్యేక లైట్లు ఏర్పాటు చేశారు. ఈ అలంకరణ చాలా బావుందని పుర ప్రజలు ప్రశంసిస్తున్నారు. అంతే కాక వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అక్కడి అందాలను చూసేందుకే కాక ఫోటోలే తీసుకునేందుకు అక్కడికి ప్రత్యేకంగా వస్తున్నారు. మొత్తం మీద నగరానికి కొత్త అందాలు సంతరించుకున్నాయి.



**నంద్యాల క్రైం, ఆగష్టు 12, ప్రభాతవార్తః** ప్రజా అవసరాలను అసరగా తీసుకొని కొందరు వడ్డీవ్యాపారస్తులువడ్డీల మీద వడ్డీలు అధిక వడ్డీలు వసూలు చేసి ప్రజల రక్తాన్ని పీల్చుకుతింటునానరు. నూటికి రూ.5 నుంచి రూ.10ల వరకు వసూళ్లు చేస్తున్నారు. నంద్యాలల్లో పుట్టగొడుగుల్లా వెలసిన ఫైనాన్స్ వ్యాపారాలు అనుమతిలేని వడ్డీ వ్యాపారాలు కోకోళ్ళలుగా ఉన్నాయి. వడ్డీల నుంచి తెరుకోలేక కొందరు అత్మహత్యలు చేసుకున్న వైనం. ఏదో అవసరాలను బట్టీ తీసుకున్న నగదును కట్టలేకపోతే ఇళ్ళవద్దకు వచ్చి చూసే ప్రజలు అసహించుకునే మాటలు మాట్లాడుతున్నారు. గుర్తింపులేని వడ్డీవ్యాపారులు అధికంగా ఉన్నారు. వీరు ప్రభుత్వ అనుమతి పొంది వడ్డీవ్యాపారాలు చేసుకోవాల్సి ఉంది. కానీ కొందరు వడ్డీ వ్యాపారులు అనుమతిలేకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు.

రూ.2.50 లక్షలు అప్పుతీసుకోవాలనుకుంటే లబ్దిదారుడు, జామిన్లతో వడ్డీకిస్తారు. అప్పుతీసుకునే ముందు ముందస్తుగా రూ.50 వేలు వడ్డీని తీసుకొని మిగతా రూ.2 లక్షలు సంవత్సరం లేక రెండు సంవత్సరాలు సమయంతో నగదు ఇస్తారు.ప్రతినెల రూ.10 వేల చొప్పున కట్టాలి. ఈనగదు అసలులోకి జమచేసుకుంటారు. పట్టణంలోని పలు ప్రాంతాల వీధుల్లో ఫైనాన్స్ వ్యాపారుల తతంగం. హరిజనపేట, నడిగడ్డ, ఆంజనేయస్వామి దేవాలయం ఏరియాల్లో, నూనెపల్లె, రైల్వేస్టేషన్ పరిధిలో ఉన్న కొంతమంది వడ్డీ వ్యాపారులు అధికవడ్డీలు వసూలు చేస్తున్నట్లు అరోపణలు వస్తున్నాయి. ఇటీవల ఓ బాధ్యుడు వడ్డీకి డబ్బులు తీసుకుంటే కట్టలేకపోవడంతో ఫైనాన్స్ వ్యాపారులు ఇంటివద్దకు వెళ్లి నానా అలజడి చేశారు. అబాద్యుడు మనస్థాపానికి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం ఘటన జరిగింది.

**నంద్యాల క్రైం, ప్రభాతవార్తః**

- నూటికి రూ.5, 10ల వడ్డి వసూళ్లు
- జలగల్లలా రక్తం తాగుతున్న వడ్డీ వ్యాపారులు
- గుర్తింపులేని ఫైనాన్స్ వ్యాపారులు

# పుట్టగొడుగుల్లా.. ఫైనాన్స్ వ్యాపారాలు..!



## తిరంగా మర్యాద ఇదేనా..!

: ఆజాదీకా అమృతోత్సవ్‌లో జాతీయ జెండాకు విలువ శూన్యం
: విద్యార్థుల ర్యాలీలో ట్రాఫిక్‌తో ఇబ్బందులు
: ట్రాఫిక్‌లో కలిసిపోయిన తిరంగా ర్యాలీ
: వాహనాలను ఆపకపోవడంపై విమర్శలు

**కర్నూలు, ఆగష్టు 12, ప్రభాతవార్త :** దేశసార్వభౌమత్వానికి ప్రతీక మన జాతీయ జెండా ప్రపంచ దేశాలన్నీ తలవంచి గౌరవించే జాతీయ జెండాకు ఉన్న విలువకు హద్దుల్లేవు. జాతీయ జెండా గౌరవం కాపాడేందుకు ప్రాణాలు ఇచ్చిన అమర జవానులు ఎందరో ఉన్నారు. అలాంటి జెండాకు కర్నూలు జిల్లా యంత్రాంగం విలువ ఇవ్వట్లేదు అన్న విమర్శ తలెత్తింది. 75 సంవత్సరాల స్వాతంత్ర వేడుకలు అయిన ఆజాదీకా అమృతోత్సవ్‌లో జరిగిన తిరంగా ర్యాలీకి కనీస విలువ ఇవ్వని అధికారుల పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు తిరంగా ర్యాలీ పేరుతో జాతీయ జెండాను మూసుకొని నడుస్తుంటే కనీసం ట్రాఫిక్ నిలపాలని కానీ... కంట్రోల్ చేయాలని కానీ కనీస బాధ్యత లేకపోవడం విమర్శలమైంది. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ఈ తిరంగా ర్యాలీకి విలువ ఇవ్వలేదని దేశభక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం అమృత్సవాలలో మిగిలిన రోజుల్లోనైనా జాతీయ జెండాకు ఉన్న విలువను కాపాడాలని వారు కోరుతున్నారు.

2లో



## పెద్ద ప్రజాస్వామ్య దేశం మనది- టీజీ

: కర్నూల్ నగరంలో బిజెపి నేతల విభిన్న కార్యక్రమాలు
: జాతీయ నేతల విగ్రహాల క్లీనింగ్ : బైక్ ర్యాలీ ముగింపు సభ



**కర్నూలు, ఆగష్టు 12, ప్రభాతవార్త :** భారతదేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. భరతమాతకు మనమెంతో రుణపడి ఉన్నామని తీర్చుకునేందుకు జాతీయ నాయకుల సేవలను కొనియాడటం ఒక మార్గం అన్నారు. అందులో భాగంగా బిజెపి పార్టీ జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టిందన్నారు. కర్నూలు నగరంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విభిన్న కార్యక్రమాలు జరిగాయి. ఉదయం రాజవిహార్ సర్కిల్ లోని వివేకానందుని విగ్రహాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు టీజీ వెంకటేష్, పోలంకి రామస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితర నాయకులతో కలిసిన బృందం శుభ్రపరిచింది, తర్వాత పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు, ఈ సందర్భంగా డిజి వెంకటేష్ దేశ సమగ్రత సౌభ్రాతత్వంపై మాట్లాడారు. భారతీయులుగా మనకున్న గుర్తింపును వాడుకోవడమే కాక దేశానికి కూడా సేవ చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆజాదిక అమృతోత్సవం వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. అదే క్రమంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన యువ సంఘర్షణ యాత్ర బైక్ ర్యాలీ సభకు టీజీ వెంకటేష్‌తో పాటు సోమ వీర్రాజు తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో తాను ఉండడం పూర్వజన్మ సుకృతం అన్నారు. సువిశాలమైన భారతదేశం ఎందరో నాయకుల త్యాగాల ఫలితంగా మనకు వచ్చిందన్నారు. కుల మతాలకు అతీతంగా దేశ స్వాతంత్రం సాధించుకున్నామని ఆయన వివరించారు. నాయకుల త్యాగాల ఫలాలను ఇప్పుడు మనం పొందుతున్నామన్నారు. దేశ ప్రజలు ముఖ్యమని భావించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన ప్రకటించారు. అటువంటి పార్టీలో ఉండడం పూర్వజన్మ సుకృతంగా ఆయన అభివర్ణించారు. స్వతంత్ర సమరంలో మతాలకతీతంగా పోరాటం చేశారని తర్వాత దేశ విభజన జరిగినప్పుడు కొందరు పాకిస్తాన్ కు వెళ్లిపోయారన్నారు. పాకిస్తాన్‌కు వెళ్లినవారు అక్కడ రెండవ తరగతి పౌరులు గానే గుర్తింపు పొందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే భారతదేశంలో మాత్రం అలాంటి పరిస్థితి లేదని ఇక్కడి మైనారిటీలకు ప్రత్యేక హక్కులు కల్పించి వారిని గుర్తిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భారత దేశంలో ఉన్న గుర్తింపు ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ దేశ ప్రజల్లో జాతీయ స్ఫూర్తి నింపేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రాలను సమన్వయం చేసుకుంటూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టినట్లు సోము వీర్రాజు వివరించారు. ఆధ్యాత్మిక అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించేందుకు పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోలంకి రామస్వామి, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, హరీష్ బాబు, వినుషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీమఠంలో ఘనంగా పూర్వారాధన వేడుకలు..

- సింహ వాహనంపై ఊరేగిన ప్రహ్లాదరాయులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**మంత్రాలయం, ఆగష్టు 12, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో స్వామివారి 351వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఆరాధనోత్సవాల్లో భాగంగా స్వామివారి బృందావనానికి పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి పూర్వారాధన వేడుకలు నిర్వహించారు. నిత్యపూజల్లో భాగంగా వేకువజామునుంచే సుప్రభాత సేవ, నిర్మల విసర్జన సేవ, రాయరు పాదపూజ. అష్టోదకం, కనకాభిషేకం, పంచామృతాభిషేకం, పల్లకిసేవ, మహా మంగళ



హారతి నిర్వహించారు. అనంతరం మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమఠం ప్రాకారంలో బెంగళూరు పట్టణానికి చెందిన వెంకటేషాచార్ చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. రాత్రి శ్రీమఠం ప్రాకారంలో రజత సింహ వాహనోత్సవంలో భాగంగా అశేష భక్తుల మధ్య సింహ వాహనంపై ప్రహ్లాదరాయలు ఊరేగారు. పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు భక్తులను ఆశీర్వదించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:** శ్రీ రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలలో భాగంగా మూడవ రోజు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలుభక్తులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా చెన్నై పట్టణానికి చెందిన విద్వాన్ శ్రీ గణేష్ చేసిన కర్ణాటక సంగీత కార్యక్రమం భక్తులను అలరించింది. అదేవిధంగా మంగళూరు పట్టణానికి చెందిన సంతాన యక్షాలయ వారు చేసిన శ్రీ శ్రీనివాస కళ్యాణ యక్షగాణ కార్యక్రమం భక్తులను అలరించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్‌ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 'వైసీపీ హాయంలో సంక్షేమ పథకాల జాతర - ఎమ్మెల్యే కాటసాని'

**- అట్టహాసంగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం**

**కొలిమిగుండ్ల, ఆగష్టు 12, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజలకు సంక్షేమ పథకాల జాతర కొనసాగుతోందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బెలుంశింగవరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ యువనేత, ఉపసర్పంచ్ పేరం రామశంకర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడిదేనని ఎమ్మెల్యే కాటసాని పెర్కొన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో బెలుంశింగవరం సర్పంచ్ ప్రభావతమ్మ, తిప్పారెడ్డి, మాజీ సర్పంచ్ కంబయ్య, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, కొలిమిగుండ్ల పేరం బ్రదర్స్, వైస్ ఎంపిపి



క్రిష్ణారెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వరరెడ్డి, చాకలి కంబగిరి స్వామి, కోటపాడు ఈశ్వరరెడ్డి, మీర్జాపురం బాలహుశేనినాయుడు, కుమార్, ఈశ్వరయ్య పలువురు వైసీపీ నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉర్దూ యూనివర్సిటీలో వేధింపులే.. పాఠాలు

: అధ్యాపకుల కక్ష సాధింపు చర్యలతో అల్లాడుతున్న విద్యార్థులు
: మూడవ సెమిస్టర్ ఫలితాల్లో విచిత్ర పరిస్థితులు
: క్వశ్చన్ పేపర్లు ముందే ఇచ్చి పరీక్షలు రాయించిన అధ్యాపకులు
: ఇంటర్నల్ మార్కులలో ఫెయిల్ చేసిన పండితులు
: నచ్చిన విద్యార్థుల కోసం తరగతులలో తింగరి వేషాలు

2లో

**కర్నూలు, ఆగష్టు 12, ప్రభాతవార్త :** ఉర్దూ యూని వర్సిటీ... అదో వింత లోకం అక్కడ పాఠ్యాంశాలు బోధిస్తున్నారా... లేక అధ్యాపకులు ఉద్యోగాలు నిలబెట్టుకునేందుకు కళాశాల అనే కలరింగ్ ఇస్తున్నారా... అనే చర్చ జరుగుతోంది. ఒక అధ్యాపకుడు ముందే విద్యార్థులకు వార్నింగ్ ఇచ్చి మార్కులు తగ్గించాడు. మరో అధ్యాపకుడు వార్నింగ్ లేకుండానే కక్ష సాధింపు చర్యలుగా ఇంటర్నల్స్‌లో ఫైల్ చేశాడు. మరో విచిత్ర అధ్యాపకుడు విద్యార్థి కోసం తరగతి గదిలో అర్ధగంట సేపు వెయిట్ చేయించి సదరు విద్యార్థిని వచ్చాకే పాఠం చెబుతాడు. ఇలాంటి తలతిక్క తింగరి వేషాలు తెలిసిన ఏమీ చేయలేని నిర్వాహకులు అక్కడ ఉన్నారు. ఆరు సంవత్సరాల గణ చరిత్ర... కాదు కాదు ఆరు సంవత్సరాల బలహీన చరిత్ర కలిగిన ఉర్దూ యూనివర్సిటీ ఆరేండ్లకు కూడా వందమంది విద్యార్థులను చేర్చుకోలేకపోయింది. విద్యార్థుల్లో అంతటి చెడ్డ పేరు ఉంది. ఉర్దూ యూనివర్సిటీ అంటేనే అబ్బో అదీ ఒక యూనివర్సిటీనా.. దిక్కులేదు దివాణం లేదు అలాంటి వర్సిటీలో చేరాలా అన్న బహిరంగ విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి.

## శ్రీశైలం రిజర్వయర్‌కు 4 లక్షల ఇన్‌ఫ్లో..

**: 10 గేట్ల నుండి విడుదల అవుతున్న నీరు**

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు12, ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వయర్‌కు ఎగువ నుండి వరద నీరు 4,03,275 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. ఈ నేపధ్యాంలోనే జలశయం నుండి సాగర్‌కు నీటి విడుదల 4,36,259 క్యూసెక్యులు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. కాగా వరద నీరు శ్రీశైలం డ్యాంకు పోటేత్తుండడంతోశ్రీశైలం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకొక్కటి 15 అడుగుల ఎత్తు మేరకు తెరచి 3,77,650 స్పిల్‌వే ద్వారా విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం రిజర్వయర్‌కు వరద ప్రవాహవేగం మరింతగా ఇన్‌ఫ్లో పుంజుకోవడంతో జలశయం అదికారులు అప్రమత్తమైయారు. శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో రిజర్వయర్ నీటితో తోనికిసులాడుతుంది. అదే విధంగా జలశయం నుండి జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూచేందుకు సందర్శకులు తాకిడి పెరిగింది .శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తెరచి స్పిల్ వే ద్వారా 2,14,994 క్యూసెక్యుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 27,943 క్యూసెక్యుల నీరు, సుంకేసుల నుండి 1,60,338 క్యూసెక్యుల నీరు, మొత్తం 4,03,275 క్యూసెక్యుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్ శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 213.4011 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 26,825 క్యూసెక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం డ్యాంకు ఇదే క్రమంలో వరద ప్రవాహం చేరుతుండడంతో జలశయం ఇంజనీర్లు క్రస్ట్‌గేట్ల ఎత్తున పెంచి నీటిని విడుదల చేస్తూన్నారు.





## ఆదర్శనగరంగా రూపుదిద్దుతాం..



**కర్నూలు మున్సిపాలిటి, ఆగష్టు 12, ప్రభాతవార్తః** కర్నూలు నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతామనం కర్నూలు నగరమేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌లు మరోసారి స్పష్టం చేశారు. 1వ వార్డు చితాంబరావు స్ట్రీట్‌లలో రూ.49.28 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజి కాల్వలు, 3వ వార్డు పూల బజార్, సగ్మడి ప్రాంతాలలో రూ.18.5 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజి కాల్వలు, 3వ వార్డు బండిమెట్టలో రూ.9.99 లక్షలతో నిర్మించిన రెండవ డివిజన్ శానిటరీ కార్యాలయాన్ని ప్రారంభించారు. 4 వార్డు కుమ్మరిగిరిలోని నగర పాలఖ సంస్థ పాఠశాలలో రూ.9.40 లక్షలతో భవన మరమ్మత్తులకు మొత్తం రూ.87.17 లక్షల పనులకు మేయర్, ఎమ్మెల్యే, కమిషనర్ భార్గవ్ తేజ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మేయర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి క్లిన్ స్విప్‌గా పట్టం కట్టిన జిల్లాలో అతిపెద్ద కర్నూలు జిల్లానేనని అందుకు సిఎం కర్నూలుకు న్యాయరాజధాని ఇచ్చి న్యాయం చేశారన్నారు. కర్నూలు ప్రజల నమ్మకాన్ని వైసిపి ప్రభుత్వ ప్రతినిధులంతా నిలబెట్టుకుంటున్నామని రాన్ను రోజుల్లో కూడ ముఖ్యమంత్రి జగనే అన్నారు. గడప గడప కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని దీన్ని చూసి ఓర్వలేక టిడిపి, పచ్చ మీడియా ప్రతి రోజు కుట్రలు పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుఖ, మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు అర్షియా ఫర్హిన్, గాజుల శ్వేతా రెడ్డి, కార్పొరేటర్ షాజహాన్, పి షాషా వలి, జుబేర్, యూనుస్, నిలోఫర్, కో-అప్షన్ మెంబర్ నయిం పాషా, ఎస్ఇ శేష సాయి, డిఇఇ షాకిర్, ఎఇ దినేష్, నాయకులు ఖాదర్‌బాష, రియాజ్‌బాబా హకీం, అదిమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# తిరంగా మర్యాద ఇదేనా..!

(మొదటి పేజీ తరువాయి)
ఆజాధికా అమృత్ మహోత్సవం దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతుంది. ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తిని పొందించేందుకు ప్రభుత్వం మహోత్సవాలను ఘనంగా జరుపుతుంది. అందులో భాగంగా కర్నూలు నగరంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీని నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. అందులో కొన్ని పాఠశాలల విద్యార్థులు వంద మీటర్లకు మించి పొడవున్న జెండాను ర్యాలీగా తీసుకువచ్చారు. నగరవీదుల్లో అంతటి పెద్ద జెండాతో సాగిన ర్యాలీ కన్నుల పండువగా కనిపించింది. విద్యార్థులు జాతీయ జెండాను పైకెత్తి తీసుకెళ్తుంటే ప్రజలు ఎంతో ఆనందంగా ముగ్దులై తిలకించారు. జాతీయ జెండా పట్ల ఉన్న భక్తి గౌరవం విద్యార్థులకు ఇప్పటినుంచి నేర్పించడం పై చాలా మంది ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే అదే క్రమంలో జిల్లా యంత్రాంగం జాతీయ జెండాకి ఇచ్చే విలువ ఏంటో బయటపడింది. కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న సర్కిల్ వద్దకు విద్యార్థులు ర్యాలీగా చేరుకున్నారు. వారు ఆ భారీ జెండాతో అక్కడ ఉన్న సర్కిల్ చుట్టూ తిరిగేందుకు ప్రయత్నించారు. అయితే అటుగా వస్తున్న ట్రాఫిక్ ను ఎవరు కంట్రోల్ చేయకపోవడంతో తిరంగా ర్యాలీ ట్రాఫిక్‌లో ఉందా..? ర్యాలీలో ట్రాఫిక్ కలిసిపోయిందా...? అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఒక మంత్రి వస్తే ట్రాఫిక్ ఆపుతారు.. ఒక పెద్ద అధికారి వస్తే ట్రాఫిక్ ఆపుతారు... చివరకు ఒక భారీ ధర్నా చేస్తే ట్రాఫిక్ ఆపుతారు... ఒక రాజకీయ పార్టీ ర్యాలీ చేస్తే ట్రాఫిక్ ఆపుతారు... కానీ తిరంగా ర్యాలీ కోసం పట్టుమని పది నిమిషాలు ట్రాఫిక్ ను ఆపలేకపోయారు. పోనీ చివరకు ట్రాఫిక్‌ను ఒక వైపుగా మళ్ళించారా అంటే అది లేదు. ఒక సాధారణ ధర్నాకు ట్రాఫిక్ ఆపుతారు... అదే ఆందోళనకారులు ర్యాలీ చేస్తామంటే ట్రాఫిక్ ఆపుతారు... మరి జాతీయ జెండాకు ఎందుకు విలువ ఇవ్వలేదు... విద్యార్థులు జరిపిన తిరంగా ర్యాలీకి ఆ మాత్రం విలువ లేదా అని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. భారత జాతీయ జెండాకు ఉన్న విలువ ఎవరూ చెప్పలేనిది. సువిశాలమైన భారతావనికి చిహ్నంగా ఉన్న జాతీయ జెండాకు ప్రపంచ దేశాలన్నీ తలవంచుతాయి. మన నాయకులు ఏ దేశానికి అధికారిక కార్యక్రమంపై వెళ్లినా అక్కడ జాతీయ జెండా రెపరెపడాల్సి ంది.. అక్కడి నాయకులు మన జెండాకు సెల్యూట్ చేయాల్సిందే.... అలాంటి ఘన కీర్తి ఉన్న జాతీయ జెండా విషయంలో కనీసం మర్యాద పాటించలేదు. అదలా ఉంచితే వందల మంది విద్యార్థులు ర్యాలీగా తిరుగుతూ ఉంటే పక్కనే వాహనాలను అనుమతించి విద్యార్థులకు ప్రమాదం జరిగితే అన్న కనీస బాధ్యత కూడా అధికారులకు లేకపోవడం గమనార్హం. ఏది ఏమైనా శుక్రవారం జరిగిన తిరంగా ర్యాలీని పక్కనే ట్రాఫిక్ లో దూసుకుపోతున్న వాహనాలను గమనించిన విద్యార్థుల తల్లిదండ్రులను తమ పిల్లలను ఇలాంటి అభద్రతాపరమైన ర్యాలీలకు పంపించమని అంటున్నారు. అంతేగాక ఆజాదీకా అమృతోత్సవ ఉత్సవాలు ఎంత ఘనంగా ఉంటాయనుకుంటే కనీస స్థాయిలో కూడా లేవన్న విమర్శ ఒకవైపు వినిపిస్తుండగా మరోవైపు ఉత్సవాలలో జాతీయ జెండాకు ఇవ్వాల్సిన మర్యాదను కూడా మరచిపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. నగరంలో కొన్నిచోట్ల జాతీయ జెండాలను రాజకీయ పార్టీల జెండాలలాగా కరెంటు స్తంభాలకు, పర్యవేక్షణ లేని చెట్లకు, పుట్టలకు కట్టి వదిలేస్తున్నారు. అలాంటి దృశ్యాలు చూస్తే మన జాతీయ జెండా ఏ స్థాయికి దిగజారిందా అన్న బాధ చాలామందికి కలుగుతుంది. ఆజాదీకా అమృత్ మహోత్సవాలు ఎలా చేసినా బాధ లేదు కానీ... జాతీయ జెండా విలువ తగ్గకుండా మాత్రం చూడాలని జిల్లా ప్రజలు అధికారులను కోరుతున్నారు

## పుట్టగొడుగులా వెలిసిన ఫైనాన్స్ వ్యాపారాలు

**(మొదటి పేజీ తరువాయి)** పోలీస్‌స్టేషన్లలో బాధితులు ఫిర్యాదుచేసినా సివిల్ పంచాయితీలు చేయడం లేదని కోర్టుకు వెళ్లండని చెప్పడంతో వారికి వెనుకబాటు తప్పడం లేదు. ఎన్నోకుటుంబాలు ఫైనాన్స్ వ్యాపారుల చేతుల్లోపడి అనేక ఇబ్బందులకు గురవుతున్న సంఘటనలున్నాయి. ఒకవైపు ప్రభుత్వ అనుమతితో వ్యాపారాలు చేయాలని చెప్పినప్పటికి నిబంధనలు తుంగలోతొక్కి అక్రమంగా వడ్డీవ్యాపారాలు చేస్తు లక్షల రూపాయలు అర్జిస్తునా న్నరు. పేదవాడు మా త్రం వడ్డీలు కట్టలేక అప్పుల ఊబిలో కరుపోతున్నా సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వ అనుమతులు తుంగలో తొక్కడం పరిపాటిగా మారింది. ఇప్పటికైనా నంద్యాల్లో జరుగుతున్న ఫైనాన్స్ వ్యాపారులపై సంబంధిత అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాల్సి న బాధ్యత వారిపై ఉందని బాధ్యులు వాపోతున్నారు.

## ఉర్దూ యూనివర్సిటీలో వేధింపులే..పాఠాలు

**(మొదటి పేజీ తరువాయి)** కర్నూలు జిల్లాలో ఉర్దూ యూనివర్సిటీ ఉంది అన్న విషయం చాలామంది విద్యార్థులకు తెలియదు. ఆరు సంవత్సరాల ప్రయాణం చేసిన సదరు యూనివర్సిటీ విద్యార్థుల్లో కనీస గుర్తింపు పొందలేకపోయింది. ఇప్పటికే పదిమంది విద్యార్థులు హాజరు కాని తరగతులు కూడా ఈ యూనివర్సిటీలోనే ఉన్నాయి. పదిమంది నుంచి 20 మంది లోపు ఉన్న తరగతులు చాలానే ఉన్నాయి. అందులో కొన్ని తరగతి గదులు ఒకోరోజు తెరవడం కూడా ఉండదు. అంతటి దారుణ పరిస్థితి అక్కడ ఉంది. అంతే ఎందుకు విద్యార్థులకు హాజరు లేకపోయినా విద్యా జీవన, వసతి దీవెన లాంటి ప్రభుత్వ పథకాలు ఒక ఉర్దూ యూనివర్సిటీలోనే ఇస్తారు. ఇలాంటి విపత్కర పరిస్తితులలో 10, 15 మంది ఉన్న తరగతిలో ఐదారు మంది హాజరవుతుంటే ఆ ఐదారు మందితో రాజకీయాలు చేయడం అక్కడి అధ్యాపకులకు చెల్లి ంది. తరగతిలో ఉన్న విద్యార్థులను వేధించడం.. వర్గాల పేరుతో నాన్న రకాలుగా హింస పెట్టడం... చివరకు మార్కులు వేయడంలో మా ప్రతాపం చూపిస్తామంటూ విద్యార్థుల మనసులతో ఆడుకోవడం జరుగుతుంది. తాజాగా మూడవ సెమిస్టర్ విషయానికొస్తే సెమిస్టర్ చాలా రోజులు గైర్హాజరైన విద్యార్థులు టాపర్స్‌గా నిలిచారు. ప్రతిరోజు తరగతికి వచ్చి పాఠ్యాంశాలు విని చదువుకుని రాసే విద్యార్థులు ఎక్కడో నిలుస్తున్నారు. ఒక డిపార్ట్మెంట్లో కుల రాజకీయాలు చేసేందుకు ఒక అధ్యాపకుడు ప్రయత్నించాడు. అందుకు అంగీకరించని విద్యార్థితో వివాదం నెలకొంది. సదరు విద్యార్థిని కళాశాల బయట బెదిరించి వార్నింగ్ ఇచ్చాడు. తాను చేసే రాజకీయాలకు సహకరించకపోతే మార్కులు తగ్గిస్తానని చెప్పాడు. ఆ విషయాన్ని యూనివర్సిటీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడం కాక అధ్యాపకుడు తన ప్రతాపం చూపిస్తానంటూ మార్కులు తగ్గించారు. ఇప్పుడు యాజమాన్యం చాలా సింపుల్ గా రివల్యూషన్ పెట్టుకుంటే పరిశీలిస్తామంటుంది. మరో డిపార్ట్మెంట్లో ఒక విద్యార్థి ఇంటర్నల్స్ విషయంలో ఫెయిల్ చేశాడు ఆ విద్యార్థి యాజమాన్యానికి ఫిర్యాదు చేయడంతో అతని పేపర్ మరో అధ్యాపకుడుతో పరిశీలించగా ఆ విద్యార్థి పాసయ్యాడు. ఇక్కడ ఫెయిల్ చేసిన అధ్యాపకుడు ఇప్పటికీ సరే ఈసారి తప్పించుకోలేని విధంగా ఇబ్బంది పెడతానని చెబుతున్నాడు. ఇంకో తింగరి విశేషం కూడా ఈ కాలేజీలో జరుగుతుంది. ఒక డిపార్ట్మెంట్లో ఒక అధ్యాపకుడు క్లాస్‌కి వెళ్ళినప్పుడు తన ఫెవరేట్ విద్యార్థిని తరగతుల్లో లేకపోతే ఆమెకు ఫోన్ చేసి ఇంటి దగ్గర ఉన్న ఆమెను తరగతికి రప్పించి పాఠం చెప్పడం ప్రారంభిస్తాడు. సదరు విద్యార్థిని ఇంటి దగ్గర నుంచి కళాశాలకు రావడానికి అరగంట పడుతుంది. అరగంటసేపు విద్యార్థులందరూ వేచి ఉండాల్సిందే. ఇంకో విషయం ఆ డిపార్ట్మెంట్లో ఆ విద్యార్థే టాపర్. ఈ ఇలాంటి వింతలు విశేషాలు కావాలంటే ఒక్క ఉర్దూ యూనివర్సిటీలోనే కన్పిస్తాయి. ఇలాంటి వింతలకు భయపడి విద్యార్థులు చేరడం మానేశారు. ముఖ్యంగా సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ ఈ సంవత్సరంతో క్లోజ్ చేసే పరిస్థితి ఏర్పడింది. అక్కడ ఒకే ఒక్క రెగ్యులర్ అధ్యాపకుడు ఇతర వర్శిటీల పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వెళుతుంటాడు. అక్కడ ఉన్న టీచింగ్ అసిస్టెంట్ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పాఠాలు చెప్పాల్సి వస్తోంది. ఇక్కడ ఇంకో విశేషం తరగతి సమయంలో ఇతర కళాశాలల పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వెళ్లేందుకు ఆయనకు వర్శిటి పర్మిషన్ లేదు. అయినా ఆయన అలా వెళుతుంటారు. ఇలా చెప్పుకుంటూ పోతే వర్శిటీలో సమస్యలు.. లోపాలు వినేందుకు కూడా విసుగు పుట్టించే విధంగా ఉన్నాయి. అధ్యాపకుల పనితీరుతో యూనివర్సిటీ గుర్తింపు పెరగాలి కానీ ఇక్కడ యూనివర్సిటీ విలువ పోతుంది. అయినా రిజిస్ట్రార్ కానీ కొత్తగా వచ్చిన వైస్ చాన్సలర్ గాని వర్సిటీలో ఉన్న లోపాలు సరిదిద్దేందుకు దృష్టి సారించి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా ఉర్దూ యూనివర్సిటీలో ఉన్న విద్యా విలువలు... అడ్మిషన్ల సంఖ్య తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని యూనివర్సిటీని రద్దు చేస్తూ కేవలం ఉర్దూ భాష బోధనకు సంబంధించిన ఒక కళాశాలను ఏర్పాటు చేస్తే సరిపోతుంది అన్న వాదన కూడా వినిపిస్తోంది. ఇప్పటికైనా యాజమాన్యం యూనివర్సిటీలో మార్పులు తీసుకువచ్చి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతుందా లేక యూనివర్సిటీని ఏదో ఒక రోజు క్లోజ్ చేయిస్తుందా అన్న చర్చ జరుగుతుంది.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్

– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆలూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆలూరు మండల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ ఉద్యోగులకు ప్రొబిషన్ డిక్లరేషన్ పూర్తయిన సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మరియు సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే రక్షాబంధన్ (రాఖీపౌర్ణమి) సందర్భంగా పలువురు మహిళలు, సచివాలయ ఉద్యోగులు మంత్రి జయరాం వారి సోదరులకు రాఖీలు కట్టారు.

## కానిస్టేబుల్ హత్యకేసులో సిఐలపై సస్పెన్షన్ వేటు

**నంద్యాల క్రైం, ఆగష్టు 12, ప్రభాతవార్తః** ప్రజారక్షణలో పోలీసులు వైఫల్యం చెందారు. సురేంద్రను హత్యచేయడంలో నిందితులు వెంటాడి, వేటాడి అతిదారుణంగా హత్యచేసిన సంఘటన నాలుగురోజుల క్రితం చోటుచేసుకుంది. సాక్షాత్తు పోలీస్‌నే హత్యచేసినా నిందితులు ఇక సామాన్య మానవునికి రక్షణలేదు. దీంతో పోలీస్ యంత్రాంగం ఒక్కసారి ఉలిక్కిపడింది. రా ష్ట్రస్థాయి పోలీస్ యంత్రాంగం కర్నూలు రేంజ్ డిఐజిని నంద్యాలలో శాంతిభద్రతలపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని అదేశించారు. ఆమేరకు డిఐజి నంద్యాల్లో పర్యటించారు. పరిస్థితులను అవగాహన చేసుకున్నారు. కులంకుషంగా పట్టణంలో జరుగుతున్న పలు సంఘటనలపై రహస్యంగా విచారణ చేపట్టారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించారనే అరోపణపై టూటౌన్ సిఐ వెంకటరమణను సస్పెన్షన్ చేస్తు ఉత్తర్వులు జారీచేశారు. వన్‌టౌన్ సిఐ అదినారాయణరెడ్డి, ఎఎస్ఐ కృష్ణారెడ్డిలను విఆర్‌కు అదేశాలు జారీచేశారు.

## ఎంతటి నీచానికైనా టిడిపి రెడీ : వైకాపా నేతలు

అబద్దాన్ని నమ్మించేందుకు ఇంత దిగజారుడా

**డోన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ నాయకులు పార్టీ అధినేత చంద్రబాబునాయుడును మొదలుకుని స్థానికంగా ఉండే నేతలవరకు ఎంతటి నిచానికి ఒడిగడుతున్నారో ప్రజలకు తెలిసిపోయిందని వైకాపా నేతలు స్పష్టంచేసారు. ఒక అబద్దాన్ని నమ్మించాలని ఎంత దిగజారుడు తనానికికైనా వారు సిద్దపడుతున్నారని ఇంతటి నీచమైన నాయకులు ఏ పార్టీలోకూడా ఉండరని వారన్నారు. బిసి సామాజికవర్గానికి చెందిన ఎంపి గోరంట్ల మాదవ్ వ్యవహారంతోపాటు భూకబ్జాలు చేసారంటూ స్థానిక టిడిపి నేతలు చేస్తున్న ఒక అభూత కల్పనల మాయజాల ప్రచారాన్ని వారు తిప్పికొట్టారు. అబద్దాన్ని ఏవిదంగా జనంలోకి తీసుకపోవాలన్న దానిపై చంద్రబాబునాయుడి ట్రూప్ ప్రత్యేకంగా అవగాహన కల్పించేందుకు ఒక టీం వుందని దాంతోనే పైనుంచి కిందివరకు తప్పుడు ప్రచారాన్ని ఇంతగా దిగజారి చేస్తారని వారన్నారు. వైకాపా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో దేశంనేతల వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఎపి మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ రామచంద్రుడు తదితరులు మాట్లాడారు. ఒక బిసి, పేదవాడు ఎంపిగా వుండటాన్ని జీర్ణించుకోలేని చంద్రబాబు ఒక దుర్మార్గానికి ఒడిగట్టారని చెప్పారు. ఫేక్ వీడియోద్వారా ఎంతటి విషప్రచారం చేసారో రాష్ట్ర ప్రజందరికి తెలిసిపోయిందని చంద్రబాబు ఆయన టీం భేషరతుగా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేసారు. టిడిపి స్టేట్‌టీం ఆవిదంగా విషం కక్కుతూ ప్రచారాన్ని నిర్వహిస్తుంటే వారి ఆదేశాలు, ట్రైనింగ్ పొందిన స్థానికంగా ఉన్న పచ్చటీం మరోలా లేనిది నమ్మించేందుకు ఎంతగా తాపత్రయపడుతున్నారో పట్టణ ప్రజలకు తెలిసిపోయిందన్నారు. అభివృద్దిని చూసి ఓర్వలేక ఇంతగా దిగజారడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఎక్కడాకూడా సెంటు భూమికూడా కబ్జాకావడంలేదని ఆక్రమణలకు గురైనట్లు ఏ ఒక్క బాదితుడుకూడా ఏ అధికారితోనూ, ఏ ఒక్కరితోనూ ఆవేదన వ్యక్తంచేయలని అయితే వారికివారే జనాలను ఎట్లయినాసరే నమించాలని వైకాపాను అబాసుపాలు చేయాలని కబ్జాలు చేస్తున్నారంటూ ఒక ప్రచారాన్ని జనంలో పదే పదే చెప్తూ వుండటాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అబద్దాలు చెప్పేందుకు ఎంత తాపత్రయ పడుతున్నారో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. నిజంగా మేం మీరు చేసిన అక్రమాలు, లోగుట్టు వ్యవహారాలను గత ఐదేళ్లుగా కడుపులోనే పెట్టుకున్నామని మేమే కనక నోరు తెరిస్తే మీరు ఉరేసుకుని చస్తారని మీట్ ఛైర్మన్ శ్రీరాములు ప్రెస్‌మీట్‌లో అన్నారు. భవంతులు, ఆస్తులు, ఖరీదైన వాహనాలు అంటూ చెప్తూ నిజమైనప్పటికి తాము దేశంనేతల లోగుట్టును బహిరంగం చేయడం లేదని చేస్తే చస్తారని వారన్నారు. సమావేశంలో వైకాపా సీనియర్ నాయకులు మల్యాల భాస్కర్‌రెడ్డి, పోస్ట్ ప్రసాద్, పాతపేట హరిప్రకాష్, కాలేసా, పెద్దయ్య, నాగరాజు, దర్మారం శ్రీను, రాంభూపాల్‌రెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడుగడుగునా ఆప్యాయ పలకరింపు.

-మూగలదొడ్డిలో డపగడపకు మన ప్రభుత్వం..

**మూగలదొడ్డి(కోసిగి), ఆగస్టు 12, ప్రభాతవార్త :**
కోసిగి మండలంలోని మూగలదొడ్డి గ్రామంలో శుక్రవారం మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డిని అడుగడుగునా అప్యాయంగా పలకరించారు.. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి ఎంఎల్ఎ గ్రామంలో పర్యటించారు..అనంతరం గ్రామ సర్పంచ్ శివలింగమ్మ, గ్రామ అధికారులతో కలసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్దిని ఎంఎల్ఎ వివరించారు.. ఆయా ఇళ్ల వద్ద మహిళలు ఎంఎల్ఎని ఆత్మీయంగా పలికరించారు.. మూడేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన సాయం గురించి తెలియజేస్తూ మరో వైపు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలన ఎలా ఉంది.. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అడిగారు..గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రభుత్వం నుంచి సాయం పొందామని మహిళలు వివరించారు.. దేశంలో ఏ రాష్ట్రంలోనూ తేని రీతిగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు..ప్రభుత్వం గత మూడేళ్ల పాలనలో చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టాడన్నారు.. ఇంత మేలు చేసిన ప్రభుత్వం గతంలో ఎప్పుడు చూడలేదని మహిళలు చెబుతున్నారని ఎంఎల్ఎ వివరించారు..ఈ సందర్భంగా ఓటిఎస్ అలాగే పొజిషన్ పత్రాలను మహిళలకు అందించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, నాయకులు నాడిగేని నాగరాజు, జగదీష్‌స్వామి గ్రామ నాయకులు సోమేష్, బసిరెడ్డి, ఇంజనీర్లు మల్లికార్జునరెడ్డి, ప్రసన్నాంజనేయులు, షేక్షావలి, ఏపివో జయరామ్, ఏపియం సత్యమ్మ, మండల స్థాయి అధికారులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## రైలుకిందపడి యువకుడు అత్మహత్య

**మహనంది, ఆగష్టు 12, ప్రభాతవార్తః** మహానంది మండలం నందిపల్లె గ్రామ సమీపంలో రైలు కిందపడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే ఎస్ఐ నాగరాజు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున రైలుకిందపడి యువకుడు అత్మహత్యకు పాల్పడినట్లు ఆయన పేర్కొన్నారు. బండిఆత్మకూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన యుసుప్ (18) తండ్రి మందలించాడని అత్మహత్యచేసుకున్నట్లు ప్రాధమకి అంచన. శవాన్ని పోస్టుమార్టం నిమిత ్తం అనుపత్రికి తరలించారు. కేసునమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

## ఉద్యమాల వేగుచుక్క ఏఐఎస్ఎఫ్..

-ఘనంగా ఎఐఎస్ఎఫ్ 87వ అవిర్భవ వేడుకలు..

**కోసిగి, ఆగస్టు 12, ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 87వ అవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని కోసిగిలోని ఇంటిగ్రేటెడ్ వసతి గృహం ఆవరణంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు, తాలుకా అధ్యక్షులు ఈరేష్, మండల కార్యదర్శి అంజిల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.. ముందుగా విద్యార్థి సంఘం ఎఊఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ప్రగతి ప్రజాస్వామ్యం అనే లక్ష్యాలతో చదువు కోసం పోరాడు సమాజ ప్రగతి కోసం చదువు అనే నినాదంతో ఆశా కాషాయకరణ భావజాలంతో భావితరాలను బానిసలుగు మార్చే ప్రైవేటీ కరణఖు వ్యతిరేకంగా విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తున్న విద్యార్థి సంగం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రజాస్వామ్య దేశంలో అందరికీ విద్య, వైద్య, ఉపాధ్యాయులు కల్పించాలని దేశ వనరులు సంపాదన సమానంగ పంపిణీ చేసి ప్రాంత ఆర్థిక సమానతలను తొలగించిన ఒక చక్కని మానవ సమాజం నిర్మించాలంటే ఉన్నత విద్య అవసరమని నేటి పాలకులు విద్యార్థి రంగాన్ని నిర్వీర్యం చూస్తూ నిధులు కేటాయంచకుండా బ్రస్టు పట్టిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటం చేయాలని పిలువు నిచ్చారు.. అనంతరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి యువకులతో రక్తదానం చేయించారు.. ఈ కార్యక్రమంలో మాజీ నాయకులు నరసింహులు, ప్రకాష్, లోకేష్, వీరేష్, సురేంద్ర, రాంబాబు, యాకోబు, యువరాజ్, తదితరులు పాల్గొన్నారు..

## నిర్మిణము చేపట్టక పోతే పట్టాలను రద్దు చేస్తాం : అర్డిఓ

**కోవెలకుంట్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వము పేదల కోసము ఇళ్లు మంజూరు చేస్తే దాని నిర్మాణమే పేట్టడము లేదని అలా చేస్తే ఇంటి పట్టాను రద్దు చేస్తామని అర్డిఓ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారము కోవెలకుంట్ల మండలంలోని అమడాల, కలుగొట్ల గ్రామాల్లో అర్డిఓ వెంకటరెడ్డి జగనన్న కాలనీలను సందర్శించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసము కోట్లు పెట్టి ఇల్ల పట్టాలతో పాటు ఇల్లు కూడా మంజూరు చేస్తున్నదని చెప్పారు. కాని పట్టా పుచ్చుకున్న చాలా మంది లబ్ దిదారులు ఇళ్లు మంజూరు అయిన కూడా నిర్మిణము చేపట్టడము లేదని చెప్పారు. ఇలా చేస్తే ఉపేక్షించేది లేదని చెప్పారు. ఈకార్యక్రమంలో తహశీలుదారు పుష్పకుమారి, విఆర్ఓ మద్దిలేటి, సర్వేయరు తదితరులు పాల్గొన్నారు.

## ఈరన్నస్వామివారి హుండీ లెక్కింపు

**కౌతాళం, ఆగస్టు12, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద గ్రామంలోని ఈరన్నస్వామి ఆలయంలో ఆలయ ఈఓ వాణి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఇందులో నగదు రూ.48,32,582, సిల్వర్ 11 కేజీల 300 గ్రాములు, బంగారం 1 గ్రాము వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, దేవస్థాన సిబ్బంది మరియు సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఓ వాణి మాట్లాడుతూ వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వినియోగిస్తామని చెప్పారు.

## ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన ఓం శాంతి ప్రతినిధులు

**బనగానపల్లెరూరల్, ఆగస్టు12, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని పట్టణంలోని ఓంశాంతి ప్రతినిధులు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.మండల ప్రజలు రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్నారు.పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మహిళలు వారి సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు.ఓం శాంతి ప్రతినిధులు నిర్వహించిన రాఖీ పౌర్ణమి కార్యక్రమంలో సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,గుండం నాగేశ్వరరెడ్డి,వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ యజమాని నిజాయితీ

**కోవెలకుంట్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త :** సహజంగా హోటల్స్‌ల్లో ఎవరైన ఏదేని వస్తు పోగొట్టుకుంటే దానిని భద్రంగా ఇచ్చే వ్యక్తులు ఇప్పుడు లేరని చెప్పాలికాని ఏకంగా బంగారాన్ని మరిచి పోయిన వ్యక్తులకు దానిని తిరిగి అప్పగించిన ఏకైక హోటల్ యజమానిని కోవెలకుంట్ల లో మొదటి సారి చూటడము జరిగింది.వివరాలలోకి వెళ్లి కోవెలకుంట్ల పట్టణంలోని పంచాయితీ కార్యాలయము దగ్గరలో ఇటీవలే గణేష్ హోటల్‌ను షరీఫ్ అనే యువకుడు ప్రారంబించాడు. దీనికి గురువారము ఉదయం సంజామల మండలంల కానాల గ్రామానికి చెందిన గానుగ వేశేని అతని బార్య కాశమ్మలు హోటల్ గణేష్‌లో టిప్పన్ చేశారు.అయితే అక్కడి 6తులాల బంగారాన్ని మరచి వెళలడము జరిగింది.అయితేవారు ఇంటికి వెల్లి బంగారము గుర్చి చరి ్చంచుకున్నారు. దీనితో ఎక్కడ మరచి పోయాని తర్జన బర్జన పడి చివరకు కోవెలకుంట్లలోని గణేష్ హోటల్‌లో మరచామని నిర్దారణకు వచ్చి సిఐ నారాయణరెడ్డి అశ్రయించారు.దీనితో హోటల్‌యజమాని షరీఫ్‌ను పిలిపించగా తాను తీయలేదు మా సిబ్బంది ఏమైన తీశారో తెలుసుకుని అప్పగిస్తానని చెప్పారు. వారి బంగారాన్ని వారికి సిఐ సమక్షంలో అప్పగించా తన నిజాయితీని చాటుకున్నారు.

## నదీతీర ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటల వివరాలు సేకరణ

**కౌతాళం, ఆగస్టు12, ప్రభాతవార్త ;** మండలంలోని నదీతీర గ్రామాలైన నదిచాగి, మెలిగనూరు, కుంబళనూరు, కాటిదొడ్డి, మురలీ, గుడికంబాలి, వల్లూరు గ్రామాల్లో తుంగభద్ర నదికి దగ్గర ఉండడం వల్ల వరద ప్రవాహానికి పంటలు దెబ్బతిన్నాయని నివేదికలు తయారు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి శేషాద్రి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుతో మాట్లాడుతూ నదిచాగి గ్రామ పంచాయతీ పరిధిలో వరి 120 ఎకరాలు (60 మంది రైతులు), వల్లూరు పంచాయతీ పరిధిలో వరి 380 ఎకరాలు (210 మంది రైతులు), వల్లూరు గ్రామ పంచాయతీలో పత్తి 40 ఎకరాలు (30 మంది రైతులు), కుంబళనూరు పంచాయతీ పరిధిలో వరి 60 ఎకరాలు (20 మంది రైతులు), గుడికంబాళి పంచాయతీలో వరి 120 ఎకరాలు (70 మంది రైతులు) నష్టపోవడం జరిగిందన్నారు. నివేదికలను ముందుగా జిల్లా ఉన్నతాధికారులకు పంపించి, నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఘనంగా రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

**కౌతాళం, ఆగస్టు12, ప్రభాతవార్త ;** శ్రీ రాఘవేంద్రస్వామి 351వ ఆరాధనోత్సవాలు మండలకేంద్రమైన కౌతాళంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గురు జగన్నాథదాసులు ప్రతిష్టించిన రాఘవేంద్ర పూర్వ ఆరాధన ఉత్సవాలు స్వామివారికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అప్పన్న ఆచార్య హనుమంతరావు, దేశాయి మాధవరావు పాల్గొన్నారు.

## ఆజాదికా అమృత్ మహోత్సవ్‌పై విద్యార్థుల ర్యాలీ

**వెల్దుర్తి, ఆగస్టు12, ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్‌పై శర్మాస్ యుపి పాఠశాల విద్యార్థులు శుక్రవారం పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా హార్ ఘర్ తిరంగాకు ప్రజలు స్పందిస్తున్నారు. పాఠశాల నిర్వాహకులు రంగమ్మమేడం ఆధ్వర్యంలో జాతీయజెండాతో విద్యార్థులు పాతబస్టాండ్, తెలుగుతల్లి సర్కిల్, పోలీస్‌స్టేషన్, మెయిన్‌బజార్ మీదుగా భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అదేవిధంగా జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థినీలు సైతం జాతీయజెండాతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బారెడ్డి, ఎంఇఓ ఇందిర, హెచ్‌ఎం విజయకుమారి, శర్మాస్ యుపి పాఠశాల నిర్వాహకులు దుర్గ, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

**-ఏపిజిబి ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్‌పై సమావేశం**

స్థానిక ఏపిజిబి బ్యాంక్ ఆధ్వర యంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవ్‌పై ఖాతాదారులు, డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాన్ని, త్యాగాలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమికి కళార్చన

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 12, ప్రభాతవార్తః** నంద్యాల కళారాధన అధ్వర యంలో దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా శుక్రవారం సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో శాస్త్రీయ జానపద సోలో బృందనృత్యాల పోటీలు నిర్వహించారు. ఈపోటీలకు విజయవాడకు చెందిన శ్రీమన్నారాయణ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఈపోటీల్లో నంద్యాల, అదోని, కరూ ్నలు, అనంతపురం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన బాలల శాస్త్రీయ నృత్యాలు విశేషంగా అలరించాయి. కూచిపూడి భరతనాట్యం, సాంప్రదాయ శాస్త్రీయ నృత్య దృస్తుల్లో చక్కటి హావభావాలతో ముద్రలతో నృత్యాలు ప్రదర్శించి చక్కటి ప్రతిభకనబరిచారు. ఈకార్యక్రమంలో కళారాధన అధ్యక్షప్రధాన కార్యదర్శులు, డా.మధుసూధన్‌రావు, డా.రవికృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఆర్ఎస్ ప్రసాద్, సహాయ కార ్యదర్శి రామసుబ్బయ్యలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో పోలీసులకు రక్షణలేకపోతే ఏలా?

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 12, ప్రభాతవార్తః** వైసీపీ ప్రభుత్వంలో పోలీసులకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తా ్తరంటూ టిడిపి నేత మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఎద్దేవా చేశారు. శుక్రవారం ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం ఆయన వచ్చారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వేదపండితులు అశీర్వచనం, స్వామివార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల్లో పోలీసులను రౌడీషిటర్లు హత్యచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని మరణించిన పోలీస్ కుటుంబానికి కోటిరూపాయలు ఎక్స్‌గ్రేషియా కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి కుటుంబాన్ని అన్ని విధాల అదుకోవాలని కోరారు.

## 75 పర్ 75 ఫ్రీడమ్ సేల్‌ను ప్రారంభించిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్..

**కల్లూరు, ఆగష్టు, 12, ప్రభాతవార్త ః** 75 పర్ 75 ఫ్రీడమ్ సేల్ పేరుతో హోల్ సేల్ ప్రారంభించినట్లు ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్‌బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ ఎన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సేల్ ఈ నెల 15 వరకు దమ్‌దార్ ఆఫర్స్ జౌర్ దమ్ దార్ దామ్ అనే ట్యాగ్ లైన్‌తో వినియోగదారులు సేవింగ్స్‌ని పెంచుకోవడానికి ఈసేల్ సహాయ పడుతుందని తెలిపారు. కస్టమార్లు అన్ని స్టోర్స్ ఆన్‌లైన్ ఛానెల్‌లలో ఎక్కువ ఉత్పత్తులపై అద్భుతమైన డీల్స్ పోంద వచ్చన్నారు. భారతదేశం 75 వసంతాల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్న నేపథ్యంలో ఫ్రీడమ్ సేల్ 75శాతం వరకు పోదుపు ఆస్వాదించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుందని కోటేశ్వర్ ఎల్ ఎన్ వెల్లడించారు. డిజిటల్ కామర్స్‌ని వాడుకోవడాన్ని మరియు విస్తృత వినియోగదారులు స్థావరాన్ని చేరుకోవడంలో వారికి సహాయపడటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ హెటిటిపిఎస్://డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.బెస్ట్ ప్రైస్.ఇన్ /బెస్ట్ ప్రైస్ /లాగ్‌ఇన్ ను సంప్రదించాలని కోరారు.

## పాలాభిషేకం చేసిన నాయిబ్రహ్మణ సంఘం

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 12, ప్రభాతవార్తః** స్థానిక నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రంలో బొమ్మలపాండురంగస్వామి దేవాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ నాయి బ్రహ్మణసేవా సంఘం ప్రధాన కార్యదర్శి, త్యాగరాజస్వామి దేవాలయ చైర్మన్ మూడుమల్లాపురం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మాటా ్లడుతూ జిఓనం.50ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చి త్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా నాయిబ్రహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నంద్యాల జిల్లా నాయిబ్రహ్మణుల సేవా సంఘం రాష్ట్రంలోని నాయి బ్రహ్మణ సంక్షేమం కొరకు వైసీపీ ప్రభుత్వం పాటుపడుతుందని నాయిబ్రహ్మణలు తెలిపారు. ఇప్పటి నుండి నాయిబ్రహ్మణలు జిఓలలో అసభ్యకరమైన పదజాలం నిషేధించడమైంది. ఇందులో ఏవరైనా అసభ్యపదజాలంలో ఉపయోగించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మూలసాగరం నాయిబ్రహ్మణ సేవా సంఘం ప్రసిడెంట్ వెంకటేశ్వర్లు, రామపుల్లయ్య, నాగరాజు, మద్దయ్య, త్యాగరాజు, శేఖర్, బాంబే వెంకటేశ్వర్లు, కానాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దోమతెరలు పంపిణి

**మహనంది, ఆగష్టు 12, ప్రభాతవార్తః** మహానందిలోని చెంచుకాలని వాసులకు శ్యాం డాటాని వారి సౌజన్యంతో హారె ్సల్ సొసైటి వారు దోమతెరలు పంపిణి చేశారు. హారె ్సల్ సొసైటి డైరెక్టర్ డా.రాజశేఖర్, మహానంది డిటి నారాయణరెడ్డి, సర్పంచ్ శిరీష అధ్వర యంలో దోమతెరలు గిరిజనులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంపి అమర్‌నాథ్, అంగన్‌వాడీ ఫాతిమా మేరి, రాణి వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి విడియో ఫేక్ టిడిపి రాజకీయా కుట్ర ఇది..?

: టిడిపి అధికారం కోసం ఇంత దిగజరుతున్న వైనం..
: గోరంట్ల మాధవ్ వీడియో కాదన్న పోలీసులు...

**కల్లూరు, ఆగష్టు, 12, ప్రభాతవార్త ః** కర్నూలు నగరంలోని చెన్నమ్మ సర్కిల్ సమీపంలో గల ఎమ్మెల్యే నివాసం నందు పాత్రికేయుల సమావేశం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంపి గోరంట్ల మాధవ్ వీడియో అని 10 రోజులుగా తప్పుడు ప్రచారం టిడిపి నాయకులు చేస్తున్నారని పేర్కొన్నారు. వీడియోను పోలీసులు ట్యాంపరింగ్ చేశారని అది నాకిలీ వీడియో స్థానిక పోలీసులు తెలిపానట్లు సూచించారు. టిడిపి అధికారం కోసం వేసిన ఎత్తుగడ రాజకీయా కుట్ర అని తెలిపారు. హిందుపురం ఎంపి గోరంట్ల మాధవ్ అశ్లీల వీడియో సోషల్ మీడియాలో అప్లోడ్ చేసిన నంబర్‌కు మొదటి కాల్ చేసింది నారాలోకేష్ అని తెలిపారు. టిడిపి ఏమి చేసిన ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితులలో లేరని 2024 కూడా రాష్ట్రంలో వైసిపి జెండా ఎగరవేసి అధికారం రూల్ చేయడం తథ్యం అని పాణ్యం ఎమ్మెల్యే టిటిడి ధర్మకర్తల మండలి సభ్యుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన సదస్సు..

**కల్లూరు, ఆగష్టు, ప్రభాతవార్త ః** కల్లూరు మండల పరిదిలోని దూపాడు సమీపంలో గల అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ కి చెందిన యన్ యస్ యస్ విద్యార్థినిలు గురువారం లక్ష్మీపురంగ్రామంలో ఇంటింటికి పర్యటించి ప్రజలకు వ్యక్తి గత పరిశుభ్రత మరియు ఆరోగ్యం యొక్క ఆవశ్యకతలను తెలియజేసి వారి సందేహలని చేసి మహిళలందరికి అవగాహన కల్పించారు. విద్యార్థినిల సేవా దృక్పథాన్ని చూసి గ్రామ ప్రజలు మరియు సచివాలయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో అశోకా కళశాలకు చెందిన ఫస్టియర్ ఈసీఈ విద్యార్థినిలు కళాశాల ఎన్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వలి బాబు సుచంపా భాగ్యీ సివిల్ డిపార్ట్మెంట్ మగేశ్వరి ఈసిఈ డిపార్ట్మెంట్ యువరాజ్ గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు హక్కుల గురించి తెలుసుకోవాలి

**ఆదోనిలీగల్, ఆగస్టు12, ప్రభాతవార్త ;** 'ఆజాదికా అమృత్ మహోత్సవం'లో భాగంగా ఆదోని పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో మండల న్యాయసేవా అధికార సంస్థ అధ్యక్షులు జి.భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్యానెల్ న్యాయవాదులు మహిళల హక్కుల రక్షణ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు హెచ్.ఎం.శివకుమారస్వామి మాట్లాడుతూ మహిళలు ఎప్పటికప్పుడు చట్టాలు, హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. సమాజంలో మహిళలను చులకనగా చూసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చట్టాలు చేయబడ్డాయని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది ఎం.మేరి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

**ఆదోనిలీగల్, ఆగస్టు12, ప్రభాతవార్త ;** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 18వ వార్డు, ఇందిరానగర్‌లోని టీచర్స్ కాలనీ, ఎరుకల కాలనీ, మహాయోగి లక్ష్మమ్మవ్వ కాలనీలో 'గడపగడపకు' మన ప్రభుత్వం కార్యక్రమాన్నినిర్వహించారు. ఎమ్మెల్యే లక్ష్మమ్మవ్వ నగర్‌లోనూ, యువనేత మనోజ్‌కుమార్‌రెడ్డి టీచర్స్ కాలనీ, ఎరుకల కాలనీల్లో సందర్శించారు. గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన పుస్తకంలోని వివిధ పథకాల కింద లబ్ధిపొందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా పథకాల కింద లబ్ధిపొందినారా అంటూ మహిళలు, వృద్ధులను అడుగుతూ ముందుకు సాగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చలపతి, పట్టణాధ్యక్షుడు దేవా, నాయకులు, కార్యకర్తలు ఉరుకుంద, రామలింగేశ్వరయాదవ్, వీరభద్రారెడ్డి, మల్లికార్జున, నాగేష్, గంగాధర్, రమేష్, క్రిష్ణా, సురేష్, సింహం నాగేంద్ర, మధు, చిన్నా, వాలంటీర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయజెండాల పంపిణీ

**వెలుగోడు, ఆగష్టు12, ప్రభాతవార్త :** వెలుగోడు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా శాఖ అధ్వర్యంలో అజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఖాతాదారులకు, పాఠశాలలకు, వ్యాపారసంస్థలకు జాతీయజెండాలను పంపిణీ చేస్తున్నట్లు మేనేజర్ మదనగోపాల్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల అదేశాల మేరకు జాతీయజెండాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 75వ స్వాతంత్ర్య వేడుకలను ప్రతి ఇంటా జెండాను ఎగరవేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని దానికి అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అయన వివరించారు. ఉమామహేశ్వరరెడ్డి, సురేష్, రాఫెల్‌రాజు, వహబ్, పవాజ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు

:- ఈఓఆర్డి చంద్రమౌనేశ్వర్‌గౌడ్

**హొళగుంద,ఆగస్టు 12,ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవని ఈఓఆర్డి చంద్రమౌనేశ్వర్‌గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ అధ్యక్షతన హొళగుందలోని 2,3,4 సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మెరుగైన సేవలందించాలనే ఉద్దేశ్యంతో సచివాలయాలను ప్రవేశపెట్టారన్నారు. తమ తనిఖీల్లో అలా నిర్ధారణ అయితే అట్టివారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

**దేవనకొండ,ఆగస్టు 12,ప్రభాతవార్త :** ఏఐఎస్‌ఎఫ్ 87వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు మనోజ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన దేవనకొండలో స్థానిక డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన సభలో ముందుగా ఏఐఎస్‌ఎఫ్ మాజీ జిల్లా సమితి సభ్యులు ఎం నర్సారావు జెండావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐఎస్‌ఎఫ్ చరిత్రను,చేసిన ఉద్యమాలను గుర్తుచేశారు. సిపిఐ మండల నాయకులు వెంకటేశ్వర్లు,రామాంజనేయులు,ఏఐఎస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు,కార్యదర్శి మధు,భాస్కర్,మండల నాయకులు లోకేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఎస్ ఎంసెట్‌లో డోన్ విద్యార్థి ప్రతిభ

ఉమ్మడి రాష్ట్రంలో 72 స్టేట్‌ర్యాంక్ నీట్ ప్రాథమిక 'కీ'లోనూ ప్రతిభ

**డోన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** శుక్రవారం విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్ అండ్ అగ్రికల్చరల్ ప్రవేశ పరీక్ష (ఎంసెట్) 2022లో డోన్‌కు చెందిన విద్యార్థి బద్దల చక్రధరంగన్ (హాల్ టిక్కెట్ నెంబర్ 2283ఏ03066) అత్యంత ప్రతిభను చాటుకున్నారు. రెండు రాష్ట్రాల విద్యార్థులు పోటీపడ్డ ఈ ఎంసెట్‌లో అగ్రికల్చరల్ అండ్ మెడికల్ (ఏఎం) స్ట్రీం అయినటువంటి బైపిసి విభాగంలో స్టేట్ 72వ ర్యాంకును సాధించి డోన్ పట్టణానికి గుర్తింపును తీసుకవచ్చారు. ఎంసెట్‌లో మొత్తం 160మార్కులకు ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించగా చక్రధరంగన్137.538427 మార్కులను సాధించి స్టేట్ 72వ ర్యాంక్‌ను పొందారు. డోన్ పట్టణానికి చెందిన చక్రధరంగన్ ప్రాథమిక విద్యను డోన్‌లోని శ్రీసుదా స్కూల్‌లోనూ, హైస్కూల్ విద్యను కర్నూలు నగరం సంకల్బాగ్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో చదవగా ఇంటర్మీడియట్ విద్యను హైదరాబాద్‌లోనూ శ్రీ చైతన్య కాలేజీలో విద్యను అభ్యసించారు. డోన్‌మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు పుష్పావతిల కుమారుడైన చక్రధ రంగన్ ఇటీవల నిర్వహించిన నీట్ ప్రవేశపరీక్షలోనూ అత్యంత ప్రతిభను కనబర్చారు. అధికారికంగా కీ విడుదల చేయనప్పటికి ప్రాథమికంగా వెలువడిన అంచనాల ప్రకారం నీట్‌లోనూ 630 పైగా మార్కుల్ సాధించి ఎంబిబిఎస్‌కు ఎంపికైనట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణం కోసం కృషి చేస్తా

:- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆలూరు,ఆగస్టు 12,ప్రభాతవార్త :** ఆలూరు పట్టణ సమీపంలో ఆదోని రోడ్డులోని శ్రీ బెలగుండు ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణం కొరకు కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని ఆదోని రోడ్డులోని శ్రీ బెలగుండు ఆంజనేయస్వామి ముఖద్వారం వద్ద సుమారు రూ.80లక్షల వ్యయంతో 54అడుగుల శ్రీ అభయాంజనేయస్వామి దివ్య విగ్రహం కొరకు భూమి పూజ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి జయరాంతో పాటు దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిలకు దేవాలయ కమిటీ నిర్వాహకులు శాలువా కప్పి,పూలమలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మంత్రి జయరాం మాట్లాడుతూ విగ్రహ నిర్మాణం,ఆలయ అభివృద్ది కోసం రూ.2లక్షలు విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ వీరేష్,వైకాపా నాయకులు మాదన్న,నారాయణరెడ్డి,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 5లోపు ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి

**ఆస్పరి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** మండలంలో ప్రతి రైతు సాగు చేసిన పంటలను సెప్టెంబరు 5లోపు ఈక్రాప్ బుకింగ్‌ను పూర్తి చేయాలని వ్యవసాయాధికారి మునెమ్మ ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక రైతుభరోసా కేంద్రంలో విఏఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరైతు సాగుచేసిన పంటలను ఈక్రాప్ బుక్ చేసుకోవాలన్నారు. అధికారుల దగ్గరకు వెళ్లేటప్పుడు 1బి,ఆధార్‌కార్డు,అకౌంట్‌బుక్,సెల్ నంబరు తప్పనిసరిగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, కడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,మాజీ మండల కన్వినర్ రామాంజినేయులు,హలిగేర నాయుడు,హర్టికల్చర్ అధికారి,విఏఏలు,ఎంపిఈఓలు పాల్గొన్నారు.

## పంటనష్టపోకుండ పంటనమోదు చేయండి

**ఆదోని రూరల్,ఆగస్టు 12,ప్రభాతవార్త :** పంటసాగు చేసిన ప్రతిరైతు నష్టపోకుండ తమ పంటలను నమోదు చేయాలని తహశీల్దార్ వెంకటలక్ష్మి అధికారులకు సూచించారు. శుక్రవారం ఆత్మభవన్ నందు వ్యవసాయ,రెవెన్యూ శాఖల గ్రామ అధికారులతో జాయింట్ అజమాయిషి పంట నమోదు కింద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పక్కాగా జగ్రత్తగా ఏ ఒక్క రైతు నష్టపోకుండ పంట నమోదు చేయాలన్నారు. జాయింట్ అజయ్ కింద రెవెన్యూ,సర్వేయర్ మరియు వ్యవసాయ గ్రామ అధికారుల సమక్షంలో జరుగుతుందని కావున గ్రామంలోని రైతులు వేసిన తమ పంటలను కచ్చితంగా పంటనమోదు చేసుకోవాలన్నారు. సెప్టెంబరు 5వరకు పంటనమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు.

## యం.పి.మాదవ్‌పై టి.డి.పి.నాయకుల ఆగ్రహం

**నందికొట్కూరు,ఆగస్టు 12,ప్రభాతవార్త:** అచ్చొచ్చిన ఆంబోతులా తయారు అయిన హిందూపురం యం.పి.గోరంట్ల మాదవ్‌ను ప్రజలు తన్ని తరిమేందుకు సిద్దమయ్యారని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు తాను చేసిన వెధవ పనులకు సిగ్గుపడాల్సింది పోయి టి.డి.పి. అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లతో పాట పత్రికలను తిట్టడం సిగ్గుచేటని, నిన్ను చూసి మహిళా లోకం ఉమ్మేస్తున్న తుడుచుకొని పోతున్న నీవు మా నాయకులను విమర్శిస్తే తగిన రీతిలో బుద్ది చెబుతామని వారు హెచ్చరించారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి ప్రజా స్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం ఉన్న మాధవ్‌ను పార్టీ నుండి బహిష్కరించి యం.పి. పదవికి రాజీనామా చేయించాలని వారు డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్లు ముర్తుజావలి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు షకీల్ అహమ్మద్, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మద్దమాంబకు శ్రావణమాస పూజలు

**మద్దికెర,ఆగస్టు 12,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని గ్రామదేవత మద్దమాంబకు శ్రావణమాస పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పెద్దనగరికి చెందిన కుటుంబీకులు గ్రామానికి 10కి.మీల దూరంలో ఉన్న మద్దమాంబ పాదాల నుండి గంగను తీసుకుని అక్కడి నుండి ఊరేగింపుగా గ్రామానికి చేరుకున్నారు. అనంతరం మేళతాళాలతో గ్రామంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఇందులో భాగంగా దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలకు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పలువురు వున్నారు.

**సుబ్రమణ్యేశ్వరుడికి ప్రత్యేక పూజలు :-** మండల కేంద్రమైన మద్దికెరలోని స్థానిక సుబ్రమణ్యేశ్వర దేవాలయంలో బుధవారం శ్రావణమాస పౌర్ణమిని పురస్కరించుకుని స్వామి వారికి ఆలయ నిర్వాహకులు ఎస్‌వి విజయప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## మండల సర్వసభ్యసమావేశానికి అధికారులు తప్పక హాజరుకావాలి

**నంద్యాల రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్తః** ఈనెల 17న నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి మండలస్థాయి అధికారులందరు హాజరుకావాలని ఎంపిడిఓ భాస్కర్ అన్నారు. ఈసందర్బంగా శుక్రవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మండలస్థాయి అధికారులు పూర్తినివేదికలతో రెండురోజులు ముందే అందజేయాలని ఆదేశించారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. మండల పర్యవేక్షకులు ప్రసాద్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్, నాగన్న, వీరన్న పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సలహా మండలి మీటింగ్ జరపాలి

**నందికొట్కూరు,ఆగస్టు 12,ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో సలహా మండలి మీటింగ్ జరపాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ అన్నారు. శుక్రవారం స్థానిక ఆత్మభవన్‌లో జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. రైతుల సమస్యలను మినిట్స్ రూపంలో పంపాలని, ప్రతి రైతు తప్పని సరిగా ఈ-క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని పలు విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏడిఏ విజయశేఖర్, ఏఓ శ్రావణి, హెచ్.ఓ.తేజశ్వని, వెటర్నరీ డాక్టర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహామండలి సమావేశం

**బండిఆత్మకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన బండిఆత్మకూరులో శుక్రవారం మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయశాఖ సలహామండలి చైర్మన్ కృష్ణమల్లారెడ్డి అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వ్యవసాయ అధికారి ఎస్ అయూబ్ బాష మాట్లాడుతూ ఈక్రాప్ పంట నమోదుచేసుకోవాలన్నారు. ఎరువుల సరఫరా మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 15 లోగ పిఎం కిసాన్ ఈకెవైసి నమోదుచేసుకోవాలన్నారు. లేకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడి రాదన్నారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు అశోక్‌కుమార్‌రెడ్డి, అయిషా, కౌలురైతులు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ.. - గర్బిణీస్త్రీలకు ఉచిత వైద్యం

**చిప్పగిరి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగరిలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భవతులకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం మండల వైద్యాధికారి జమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రాం పురస్కరించుకుని గర్బిణిస్త్రీలకు ఉచిత వైద్యాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్‌టి హాస్పిటల్‌కు చెందిన వైద్యనిపుణులు డాక్టర్ కీర్తి కిరణ్‌రెడ్డి(పీడియాట్రిక్స్) మరియు డాక్టర్ అలేఖ్యరెడ్డి (గైనకాలజిస్ట్) దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరై గర్బవతులకు ఉచిత చికిత్సను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం ఉదయం 9గంటల నుంచి మద్యాహ్నం 2గంటల వరకు కొనసాగింది. ఈ వైద్య శిబిరంలో మండలంలోని పలు గ్రామాల నుండి 96మంది గర్బవతులు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నట్లు డాక్టర్ జమీల్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,ఏఎన్‌ఎంలు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## బిణిగేరి నుండి యేటి నీటికి తరలివెళ్లిన భక్తులు

**ఆస్పరి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** ప్రతి ఏడాది శ్రావణమాసంలో మూడో శనివారం యేటి నీటి కోసం బిణిగేరి నుండి తరలివెళ్తారు. ఇందులో భాగంగా శుక్రవారం యేటి నీటి జలానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. నేడు మూడో శనివారం పురస్కరించుకుని గ్రామంలో ఆయా దేవాలయాల్లో 101బిందెలు పోస్తారు. యేటినీటిని తెచ్చి ఆయా గ్రామాల్లో దేవతలకు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## 13న లోక్ అదాలత్ - రాజీయే రాజమార్గం..

**ఆదోని రూరల్,ఆగస్టు 12,ప్రభాతవార్త :** గొడవపడి కక్షి సాధింపులకు వెళ్లి కేసులు పెట్టుకుని కోర్డు చుట్టూ సమయాన్ని వృధా చేసుకుని తిరిగే దాని కంటే రాజీయే రాజమార్గమని తాలుక సిఐ మహేశ్వరరెడ్డి అన్నారు. ఈ నెల 13న మెగా లోక్‌అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో సివిల్ కేసులు,క్రిమినల్ కేసులు,యాక్సిడెంట్ కేసులు,కక్షిదారులు రాజీ పడాలని తాలుక సిఐ సూచించారు. శుక్రవారం స్థానిక ఇస్వి పోలీస్‌స్టేషన్‌లో న్యాయమేళా కౌన్సిలింగ్‌లో భాగంగా ఇస్వి,తాలుక,పెద్దతుంబళం పిఎస్‌ల పరిధిలో కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి నేడు పత్తికొండ కోర్టు భవనంలో జరుగనున్న లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులు ఇరువర్గాల వారిని పిలిపించి కక్ష్యసాధింపులకు వెళ్లకుండ రాజీమార్గం దిశగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కక్షిదారులు మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు విజయలక్ష్మి,గోపాల్‌రెడ్డి,రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'దీక్షితా విద్యా సంస్థల ఆధ్వర్యంలో 1000మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన'

**కొలిమిగుండ్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని దీక్షితా విద్యా సంస్థల చైర్మేన్ డా.చంద్రశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో లిటిల్‌ఫ్లవర్ పాఠశాల, శ్రీలక్ష్మీనరసింహ డీగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం భారీ జాతీయ జెండాను ప్రదర్శించారు. అజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో బాగంగా 1000మీటర్ల అతి పెద్ద జాతీయ జెండాను ప్రదర్శిస్తూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల నుండి తహశీల్దార్ కార్యాలయం, అర్‌టిసి బస్టాండు, పోలీస్‌స్టేషన్ వరకూ ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.చంద్రశేఖర్‌నాయుడు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం లభించి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ సమైక్యతను చాటి చెప్పడం తోపాటు, స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకోవడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆజాదికా మహోత్సవ్ ర్యాలీ

**నందికొట్కూరు,ఆగస్టు 12,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనవనంది పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆజాదీకా మహోత్సవ్ ర్యాలీని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, యం.ఇ.ఓ.ఫైజున్నిషాబేగం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. శుక్రవారం 100 మీటర్ల జాతీయ జెండా ర్యాలీని పట్టణ ప్రధాన రహదారుల గుండా నిర్వహించారు. అనంతరం భారత మాత, స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో శ్రీనవనంది హైస్కూల్ కరస్పాండెంట్ బి.శ్రీధర్, శ్రీనంది జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం..- ఎస్ఐలు మల్లికార్జున,రామాంజనేయులు

**తుగ్గలి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** కేసుల సత్వర పరిష్కారానికి నేడు పత్తికొండ కోర్టు భవనంలో జరుగనున్న లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందని తుగ్గలి,జొన్నగిరి ఎస్ఐలు మల్లికార్జున,రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం కేసుల సత్వర పరిష్కారానికి లోక్‌అదాలత్ ద్వార తుగ్గలి,జొన్నగిరి పోలీస్‌స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసులు ఇరువర్గాల వారిని పిలిపించి కక్ష్యసాధింపులకు వెళ్లకుండ రాజీమార్గం దిశగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పరిష్కారం కాని కేసులు లోక్ అదాలత్ ద్వార ఒక్కరోజులోనే పరిష్కారం చేసుకోవచ్చన్నారు. చిన్నచిన్న తగాదాలతో కేసులు పెట్టుకుని కోర్టు తిరగడం మానుకుని వాటి పరిష్కార మార్గం కోసం లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి,జొన్నగిరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జున విద్యానిలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కోడుమూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పట్టణంలోని నాగార్జున విద్యానిలయంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను పాఠశాల విద్యార్థినీ-విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.తమతో పాటు కలిసి చదువుకుంటున్న తోటి విద్యార్థులకు విద్యార్థినులు రాఖీ కట్టారు.నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనమందరం దేశానికి, ధర్మానికి రక్ష అనే నినాదంతో విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీ కట్టారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎద్దుల సూర్యారెడ్డి, కార్యనిర్వహణాధికారిసురేంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రవితేజ, మధు, వెంకటరాముడు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్‌లో అజాదీకా అమృతమహోత్సవంపై విద్యార్థుల ర్యాలీ

**పగిడ్యాల, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో శుక్రవారం అజాదీకా అమృతమహోత్సవ్ ఫౌడేషన్ స్కూల్ అధ్వర్యంలో భారీ త్రివర్ణపతాకంతో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సుభాన్ మాట్లాడుతూ 75యేళ్ల స్వర్ణోత్సవాల్లో భాగంగా దేశభక్తి, జాతీయభావం, దేశసమైఖ్యతను చాటిచెప్పేందుకు ప్రజల్లో అవగాహన కల్గించేందుకు గాను అజాదీకా అమృతమహోత్సవం ర్యాలీ నిర్వహించడం జరగుతుందన్నారు. పురవీధులోగుండా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నినాధాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుభాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఅర్‌పిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవాలు

**పత్తికొండ,ఆగస్టు 12,ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవనబండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌నాయుడు,సత్యనారాయణ,గ్రామ కార్యదర్శి పవన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది,విద్యార్థులు గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతపట్టుకుని స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను చేపట్టి ఊరేగిస్తూ 75ఏళ్ల స్వాతంత్ర్య సంబరాలు,ఎందరో త్యాగఫలాలు గుర్తుచేసుకుంటూనినదించారు.రుద్రమ్మ,సోమన్న,లక్ష్మన్న,నాగేటి ప్రసాద్,సునీత,ఉదయ్,లలిత,సులోచన పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం

**దేవనకొండ,ఆగస్టు 12,ప్రభాతవార్త :** మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హంపిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయాధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ 2022ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండలంలో సుమారు ఇప్పటివరకు 29000హెక్టార్లలో పత్తి,వేరుశనగ,ఉల్లి,మిరప వంటి పంటలను రైతులు సాగు చేయడం జరిగిందని పంట వేసిన ప్రతి రైతు వారివారి గ్రామాల్లో రైతుభరోసా కేంద్రం నందు విఏఏ,విహెచ్ఏ,ఎంపిఈఓల ద్వార పంటనమోదు చేయించుకోవాలన్నారు. అలాగే ఈకెవైసి కూడ చేయించుకోని రైతులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి అనీల్,ఏఈఓ యోగేంద్ర,రంగన్న,బోర్డు సభ్యులు,ఆకుల మల్లికార్జున,రంగన్న,లక్ష్మన్న,రైతులు పాల్గొన్నారు.

## నారాయణలో ఘనంగా అజాదీకా అమృత్ మహోత్సవ్

**కర్నూలు విద్య, ఆగస్టు 12, ప్రభాతవార్తః** స్థానిక గాయత్రి ఎస్టేట్ నందు నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అధ్వర్యంలో అజాదికా అమృత్ మహోత్సవ్ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు నేటి యువతకు అదర్శప్రాయం అన్నారు. ర్యాలీలో విద్యార్థులతో మాట్లాడి వారిని ఉత్సాహపరిచారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ నేటి బాలలనే రేపటి పౌరులుగా తీర్చిగలిగే ఘనత ఉపాధ్యాయులదే అన్నారు. పాఠశాలల ఎజిఎం రమేష్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఈవిధంగా జరుపుకోవడం చాల సంతోషకరంగా ఉందన్నారు. భారత జాతి దాస్య శృంఖాలాల నుంచి విముక్తికోసం ఎందరో మహానుభావుల త్యాగఫ లితమే నేటి స్వాతంత్ర్య సంబరాలని జాతీయోద్యమ ఘట్టాలను వివరించార. రీజినల్ ఇన్‌చార్జ్ దుర్గాలక్ష్మీ మాట్లాడు తూ దేశ సమైక్యతను చాటిచెప్పి దేశభక్తిని పెంపొందిచడమే లక్ష్యంగా విద్యార్థులతో భారీ మువ్వన్నెల జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. దేశభక్తి, మానవీ య విలువలు పెంపొందించే దిశగా మా విద్యాసంస్థలు ముందుంటాయని తెలియజేశారు. ప్రిన్సిపాల్ ఇ నిజెంద్ర గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## నాకు నువ్వు రక్ష - నేను నీకు రక్ష

**ఓర్వకల్లు, ఆగస్టు 12, ప్రభాతవార్తః** అన్నచెల్లెల్లు, అక్కాతమ్ముళ్ల అత్మీయ అనుబంధానికి అప్యాయతకు ప్రతీకగా నిలిచే పండుగ రాఖీ పండుగ. శ్రావణ మాసంలో వచ్చే శుద్దపౌర్ణమి రోజు రాఖీ పండుగను జరుపుకుంటారు. రాఖీ పండుగ సందర్బంగా శుక్రవారం మండలంలోని అక్కాచెల్లెల్లు అన్నా తమ్ముళ్ళకు రాఖీని కట్టి అత్మీయతకు నిదర్శనంగా నిలిచారు. రాఖీపండుగ రోజు అన్నదమ్ముళ్లు, అక్కాచెల్లెల్లు ఉదయాన్నే లేచి తలస్నానం చేసి కొత్తబట్టలు వేసుకొని రాఖీ కట్టడానికి సిద్దపడతారు. అక్కాచెల్లెల్లు బుద్దిగా కూర్చున్న అన్నదమ్ముళ్ళకు రాఖీ కడతారు. ఏలాగైతే ఆ విష్ణుమూర్తి బలిచక్రవర్తిని బంధించారో నువ్వు అలాగే ఇతన్ని అన్ని కాలాల పాటు విడువకుండా ఉండని సోత్రం చదువుతారు. తరువాత అరతీచ్చి నుదుట తిలకం దిద్దుతారు.

## ఈ నెల 14న దేవరగట్టులో టెంకాయల వేలంపాట

**హొళగుంద,ఆగస్టు 12,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి సన్నిధిలో త్వరలో జరుగనున్న బన్ని ఉత్సవాల సందర్బంగా ఈ నెల 14న దేవరగట్టులో టెంకాయల వేలంపాటను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు,కమిటీ సభ్యులు వీరనాగప్ప,సోము,నాయకులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ టెంకాయల వేలంపాటలో పాల్గొనే వారు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని వారు పేర్కొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**ఆస్పరి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** నేడు జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వరప్రసాద్ కోరారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సత్వర న్యాయం మెగా కౌన్సిలింగ్ ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ తీవ్రమైన నేరాలు కాకుండ చిన్నచిన్న కారణాలు,తగాదాలతో కేసులు నమోదై ఉంటే లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందులో బలవంతం ఏమీ లేదని వందశాతం న్యాయం జరిగే విధంగా చేస్తామన్నారు. సత్వర న్యాయం కొరకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కౌన్సిలింగ్‌కు వచ్చిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మన్న,పోలీస్ సిబ్బంది,ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## రాఖీ వేడుకలు..: తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

**మద్దికెర,ఆగస్టు 12,ప్రభాతవార్త :** మండలంలో రాఖీ పౌర్ణమి సందర్బంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా తమ్ముళ్లు,అన్నలకు రాఖీలు కట్టగా అన్నలు ఆశీర్వదించారు. మద్దికెర,ఎం అగ్రహారం,పెరవలి తదితర గ్రామాల్లో శుక్రవారం శ్రావణమాస పౌర్ణమి రాఖీ పండుగ సందర్బంగా మహిళలు తమ తోబుట్టువులైన అన్నతమ్ముళ్లకు రాఖీ కట్టారు. ఈ సందర్బంగా మహిళలకు చీరలు పెట్టి ఆశీర్వదించారు. అనురాగానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకోవడం జరుగుతుంది. సృష్టిలో తియ్యటి పవిత్రబంధం సోదర,సోదరీమణుల అనుబంధం కొన్ని దశాబ్దాలుగా శ్రావణపౌర్ణమి అంటే అన్నాచెల్లెళ్ల పండుగగా రాఖీ పౌర్ణమి సంతరించుకుంది.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు12,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం,కుంకుమోదకం,గందోదకం,పుష్పోదకం,విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## సేవలోనే సంతృప్తి..గర్భిణీలు, రోగులకు అన్నదానం

**డోన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** స్ఫూర్తి సేవాసమితి, డోన్‌వారి ఆధ్వర్యంలో వైకాపా సీనియర్ నాయకులు టిఇ కేశవయ్యగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ టిఇ లక్ష్మిల ఆర్థిక సౌజన్యంతో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలోని గర్భిణీస్త్రీలు, రోగులు, అవుట్ పేషెంట్లకు శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఈమేరకు స్ఫూర్తి సేవా సమితి నిర్వాహకులు మదు మాట్లాడుతూ సమాజంలోని సాటి మనిషికి చేసిన సేవలో ఉన్నంత ఆత్మసంతృప్తి మరిదేనిలోనూ ఉండదని అన్నారు. తమకున్న పరిదిలో ఎంతోకొంత సమాజానికి సేవచేయడం, సాటి మనిషిని ఆదుకోవడంకు తోడ్పాటును అందించాలని స్ఫూర్తి సేవాసమితి తెలిపింది. వైద్యశాలకు వచ్చిన రోగులకు, గర్భిణీ స్త్రీలకు కేశవయ్యగౌడ్ తల్లి అయినటువంటి కీ.శే.శ్రీమతి రోషమ్మజ్ఞాపకార్థం వారు చేపట్టిన సేవాకార్యక్రమాన్ని సేవాసమితివారు కొనియాడారు. ఆకలితోనూ, అవసరాలకోసం వచ్చినవారి ఆకలిని తీర్చడంలో ఎంతో సంతృప్తి దాగివుంటుందని అన్నారు. గౌడ్ దంపతులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయురాలుటిఇ సుభద్రమ్మ, స్ఫూర్తిసేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## హొళగుందలో ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్బావ దినోత్సవ

**హొళగుంద,ఆగస్టు 12,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్‌ఎఫ్ 87వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల నుండి ర్యాలీగా వాల్మీకి సర్కిల్ మీదుగా బస్టాండ్ చేరుకుని కళాశాల ప్రధాన గేటు వద్ద ఏఐఎస్‌ఎఫ్ జెండాను ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు కాకి గాదిలింగ,ఉపాధ్యక్షుడు సతీష్,సహాయ కార్యదర్శి శీను,కమిటీ సభ్యులు యువ నాయకుడు సతీష్‌కుమార్,హనుమంతు,రాజు,వంశీ,భీమేష్,కార్తీక్, శివ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు : జడ్‌పిటిసి విరుపాక్షి

**చిప్పగిరి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** గుంతకల్లు పట్టణంలో రైల్వే గ్రౌండ్ నందు శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి మండలంలోని సుమారు 60మంది యువకుల చేత రక్తదానం చేయించడం జరిగింది. ఈ రక్తదానం చేసిన వారికి జడ్‌పిటిసి విరుపాక్షి చేతుల మీదుగా ప్రశంసపత్రాలను అందచేశారు. రక్తదానం చేయడం ద్వార కొన్ని సందర్బాలలో కొంతమంది ప్రాణాలు కాపాడిన వారవుతారని అన్నారు.

## విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సన్నద్ధం కండి

**ఆలూరు,ఆగస్టు 12,ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని ఏఐఎస్‌ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. శుక్రవారం ఆలూరు జూనియర్ కళాశాల నందు ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్,ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి నాయకులు మునిస్వామి, ఎస్‌కెయు మాజీ నాయకులు ముత్తప్ప, పట్టణ నాయకులు మోహన్‌నాయక్,సంతోష్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చండి..

**మద్దికెర,ఆగస్టు 12,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎం అగ్రహారంలో పాఠశాలకు వెళ్లేదారిలో గుంతలు ఏర్పడి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎస్‌ఎఫ్ఐ మండల అధ్యక్షులు కడవల రవికుమార్ అన్నారు. శుక్రవారం గ్రామ కార్యదర్శి సంజప్ప,సర్పంచ్ బురుజుల విజేయుడులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గంగాధర్ తదితరులున్నారు.

## అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

:-సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్

**మంత్రాలయం,ఆగస్టు 12,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో పూజలు చేసే అర్చకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం మంత్రాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్బంగా ఆయనకు స్థానిక అర్చక సమాఖ్య నాయకులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలు వ్రాత పూర్వకంగా తనకు ఇవ్వాలని తెలిపారు.తద్వారా సమస్యలను కమీషనర్‌తో చర్చించి సమస్యలను పరిష్కరించడానికి వీలు అవుతుందన్నారు.ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.అర్చకులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని సెలవిచ్చారు.అనంతరం శ్రీకాంత్ దంపతులకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాడు శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు నరిసింహయ్య,శ్రీ వైష్ణవ డైరెక్టర్ సాయినాథ్,మధుసుదన్ శర్మ,నకాతెశ్యాం,అనంతయ్య,భీమయ్య,ఉప సర్పంచ్ పరమేష్,సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజీ సైనికులకు సన్మానం

**నందికొట్కూరు,ఆగస్టు 12,ప్రభాతవార్త:** ఆజాదీ అమృత్ మహోత్సవంలో భాగంగా స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజీ సైనికులను ప్రిన్సిపల్ డా.సునీత ఘనంగా సన్మానించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతు గౌరవ ప్రదంగా దేశం కోసం ప్రాణాలను పణంగా నిరంతరం శ్రమించిచారని వారి సేవలు వెలకట్టలేనివని, ఈ స్వేచ్ఛా స్వాతంత్రాలను మనందరం కాపాడుకోవాలన్నారు మాజీ సైనికులకు సన్మానించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. సన్మానం పొందిన వారిలో నర్రా పేరయ్య, ఎన్.శ్రీనువాసులు, అన్వర్‌హుశ్శేన్ ఉన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, ఐక్యూ ఏసి కో-ఆర్డీనేటర్ షేక్‌తాజుద్దీన్, అధ్యానక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిలయన్స్ ఫౌండేషన్,ఏఏఆర్‌డిఐపి ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవం

**హొళగుంద,ఆగస్టు 12,ప్రభాతవార్త :** రిలయన్స్ ఫౌండేషన్,ఏఏఆర్‌డిఐపి ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హెబ్బటం జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల నందు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అలాగే 10,9వ తరగతి విద్యార్థినీ,విద్యార్థులకు వాతావరణ మార్పులపై అవగాహన,ఎస్ఏ రైటింగ్ నిర్వహించారు. వీరికి రిలయన్స్ ఫౌండేషన్ వారి సహకారంతో మొదటి,రెండవ,మూడవ బహుమతులను 75వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ దాసనాయక్,రిలయన్స్ ఫౌండేషన్ సిఆర్‌పి నాగరాజు, తులసిరామ్ హైస్కూల్ హెచ్‌ఎం వెంకటేశ్వర్లు,పిడి సురేంద్రరెడ్డి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నచెల్లెలి బంధానికి రక్షకబంధన్

**నంద్యాల క్రైం, ఆగస్టు 12, ప్రభాతవార్తః** అన్నా చెల్లెల అనురాగానికి తీపిక రక్షకబంధన్ అని శుక్రవారం రాఖీపండుగ పురస్కరించుకొని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మాజీ మున్సిపల్ చైర్మన్ దేశం సులోచన, సహచర కౌన్సిలరుల రాఖీకట్టి అనుబంధానికి ప్రతీక చాటుకున్నారు. ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రితో సమానంగా అక్క, అన్నచెల్లెల బంధం అనురాగమైందని, జన్మ జన్మలకు ఈబంధం రుణపడి ఉంటుందని కష్టకాలంలో సైతం అన్నాచెల్లెల్లు కలిసి మెలసి ఉండడమే ఈరక్షబంధన్ యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**కర్నూలు న్యూసిటి, ఆగస్టు 12, ప్రభాతవార్తః** కర్నూలు పట్టణంలోని శ్రీరాం నగర్ ఎంహెచ్ ఎపిపిఎ ప్రైమర్ హైస్కూల్ ఆర్‌బిఎస్‌కె ఎన్‌సిడి అధికారిన హేమలత సందర్శించి విద్యార్థులకు అరోగ్యసిబ్బంది చేపడుతున్న వైద్యపరీక్షల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఎత్తు, బరువు, వివరాలు సేకరించాలని ఎంఓ ఎపీహెల్త్ యాప్‌లో అప్లోడ్ చేయాలని, ప్రతిచిన్నారిని జాగ్రత్తగా చూసుకోవాలని, పిల్లలు పెరిగే వయస్సులో పౌష్టికాహారం లోపిస్తే పలు అనారోగ్యసమస్యలు తలెత్తుతాయని ఆమె తెలిపారు. అందుకు అనుగుణంగా నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆమె తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, వైద్యసిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి, పౌష్టికాహారలోపం, ఇతర వ్యాధులున్నచిన్నారులను గుర్తించి తగు చికిత్సలు అందిచేవిధంగా రక్తహీనత ఉన్నవారికి ఐరన్ మాత్రలు ప్రతివారం క్రమం తప్పక మింగించాలని వారికి తగిన జాగ్రత్తలు సూచించారు. ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యకార్యకర్త కె రామలక్ష్మీ, ఆశాకార్యకర్త పద్మావతీ పాల్గొన్నారు.

